

రాత్రి రెండుగంటలయింది.

ఖస్బా బజారు సెంటర్లో... ఆ సమయంలో ఆమె నడుస్తోంది వడివడిగా ... ఒంటరిగా...!

ఆమె గులాబీరంగు షిఫాన్ చీరకట్టుకొని ఆదేరంగు బ్లౌజ్ వేసుకొనుంది. చాలా అందంగా వుంది.

కార్నర్ టీ స్టాల్ ముందు మెట్లమీద కూర్చొనున్నారు బీటు కానిస్టేబుల్స్ అప్పల్రాయుడు... దయానందం.

వాళ్ళను చూడగానే పైటకొంగు నిండా కప్పుకొని, వెనక్కు ముందుకు చూస్తూ, నుదుటిమీది చెమటని తుడుచుకుంటూ నడకలో తీవ్రత హెచ్చించింది...ఆమె!

నిశ్శబ్దం...

“ఎవతిరా అది...? ఇంత రాత్రేళ ఒంటరిగా పోతోంది?” సిగరెట్ వెలిగించాడు అప్పల్రాయుడు.

“ఏమో... నాకేంతెల్సు...? సర్వీసు హోందువి.

# లేడీ పంజా

## కొనకంచి లక్ష్మీ నరసింహారావు

నీకే తెలుస్తయి ఇలాటియన్నీ...'' అన్నాడు దయానందం. తనో సిగరెట్ వెలిగించుకున్నాడు. అప్పలాస్వామి వయస్సు ముప్ఫయి అయిదేళ్ళపైనె వుంటుంది. దయానందం వయస్సు మాత్రం ఇరవైనాలుగేళ్ళుండొచ్చు. అప్పలాస్వామి తనకన్నా వయస్సులో ... సర్వీసులో పెద్దవాడనే అతన్నెప్పుడూ ''సర్వీస్ హాండ్...'' అంటాడు దయానందం.

'అద్సరే...! రాములమ్మ కంపెనీలో ఈ మధ్య నువ్వేమన్నా మామూళ్ళు తీసుకుంటున్నావా...!'' అడిగాడు అప్పలాస్వామి.

''లేదు...''

''అవున్లే! వయసులో ఉన్నోడివి. అందునా పెళ్ళికానోడివి. నీకు డబ్బెందుకు?

''కంపెనీల్లో పోలీసులు... ముఖ్యంగా బీటు కానిస్టేబుల్స్ డబ్బు బదులు కంపెనీ అమ్మాయిల్ని ఫ్రీగా వాడుకుంటారన్న నిజాన్ని గుర్తు చేస్తూ అన్నాడు.

''నాకు అలాంటియినచ్చవుపాపం అళ్ళంతా కూటికి గతిలేక ఒంటినే పెట్టుబడిగా పెట్టి యాపారం చేసుకొని బతికేవోళ్ళు. అళ్ళకూడా మనం డబ్బుడుక్కుంటే ...అది అశుద్ధంతో సమానం.

దయానందం మాటలువిని అప్పలాస్వామి ఫెళ్ళున రెండు నిముషాలు నవ్వి... నవ్వి... ఇక నవ్వలేక నీకు పోలీసుద్యోగం ఇచ్చినోడెవడురా...?'' అన్నాడు.

'నీకిచ్చినోడే నాకుద్యోగ మిచ్చిందుగాని...ఇంతకుముందు పోయిన్దాని సంగతేంటి...?''' దయానందం సిగరెట్ ఆర్పి లేచి నిలబడ్డాడు.

అప్పలాస్వామికి తన భార్య కడుపుతో వుందన్న సంగతి గుర్తుకొచ్చి ''రైట్...!' పోయి దాని సంగతి చూద్దాంపద...!''. అని లాఠీ ఆసరాతో లేచి నిలబడ్డాడు.

వీధి కుక్కలు వీళ్ళను చూసి మొరుగుతున్నాయి.

ఇద్దరూ బయల్దేరారు.

ఇంతకముందు ఆమె వెళ్ళిన వైపే!

దయానందానిది చాపకింద నీరు లాంటి స్వభావం పోలీసుద్యోగానికి నీతి అన్న పదానికి ఆమడదూరముందని తెలుసు. రాములమ్మ కంపెనీలో మామూళ్ళు ఎలా రాబట్టుకోవాలో, రాకపోతే అమ్మాయిల్ని ఎలా వాడుకోవాలో అన్నీ తెలుసు. కాని ఏది చేసినా గుట్టుగా చేస్తాడు. అందరిగుట్టు తన గుప్పెట్లో పెట్టుకుంటాడేమోగాని, తనగుట్టు ఎవరికీ తెలియనీడు.

ఆమె... బస్టాండుదాటి నర్సింహస్వామి గుట్టవైపు తిరిగింది. వీధిలైట్లుతప్ప అక్కడ జన సంచారం లేదు. కనీసం కుక్కలుకూడా మొరగడం లేదు. నేరుగా మూడు ఫర్లాంగులు వెళ్తే ఆదారి నాగార్జునసాగర్ కెనాల్ క్వార్టర్స్ కెళ్తుంది.

ముందు నడుస్తున్న ఆమె, బూట్లశబ్దం విని వెనక్కి తిరిగి చూసింది.

తనకు కొద్ది దూరంలో యమభటుల్లాంటి ఇద్దరు పోలీసులు తప్ప ఎవ్వరూలేరు. అది చూసి మరింత వడివడిగా అడుగులేస్తూ. ఆమె ఒక మలుపు తిరిగింది.

బూట్ల శబ్దం దగ్గిరవసాగింది.

వాళ్ళు తనని వెంటాడుతున్నారు. సందేహం లేదు. పోలీసుల్ని గురించి తను పేపర్లో చదివిన సంఘటనలు గుర్తుకొచ్చి గుండె గడ్డకట్టినట్లయింది. దాంతోపాటు ప్రియుడు రజనీకాంత్ పొద్దున అన్నమాటలు గుర్తుకొచ్చాయి. ''సుజీ...! మనిద్దరి ప్రేమ వ్యవహారం మా ఇంట్లో అందరికీ తెలిసిపోయింది. మా డాడీ మండిపడ్డాడు. దాంతో నీ పెళ్ళి ఎలా జరుగుతుందో నేను చూస్తాను. అవసరమైతే దాన్ని ఖూని ఐనా చేయిస్తానన్నాడు. నాకు తెలుసు మీ నాన్న కూడా మన పెళ్ళికొప్పుకోడని...'' అందుకే మనమిక్కడ్నుంచి వెళ్ళిపోదాం...! రాత్రికి

నువ్వు కెనాల్ క్వార్టర్స్‌లో నా ఫ్రెండ్ ప్రభాకర్ ఇంటికిరా...! అక్కడ్నుంచి వెళ్ళిపోదాం...!''

''అంటే లేచిపోవటమా...?'' తనంది.

''నాన్సెన్స్! ఇది లేచిపోవటమేంటి? పెద్దవాళ్ళ కబంధ హస్తాలనుంచి తప్పించుకోవటం. నీకు తెలీదు సుజీ...! మా నాన్న కింద చాలామంది రౌడీలున్నారు. చేతినిండా డబ్బుంది. నిన్ను చంపినా చంపిస్తాడు? భీరవాడు కాబట్టి మీ నాన్నకు మా నాన్నకు ప్రతిఘటించే శక్తిలేదు. సందేహించకు సుజీ...! ఏవూరో వెళ్ళి రిజిస్టర్ మారేజ్ చేసుకొని నాలుగు నెల్లతర్వాత తిరిగొద్దాం. రాత్రికి ప్రభాకర్ ఇంటిదగ్గర, టాక్సీతో నీకోసం వెయిట్ చేస్తుంటాను. ఈ రోజు గడచిపోతే మళ్ళీ మనమెప్పుడూ కల్సుకోలేం...!''

సుజాత ఎంత వేగంగా నడిచినా... అప్పలాస్వామి దయానందం ఆమెకు దగ్గిరయ్యారు.

అంతవరకు రోడ్డుపక్కన వెలుగుతున్న ట్యూబ్‌లైటు ఆరిపోయింది.

ఆమె మెదడులో ఏదో ఆలోచన తళుక్కున మెరిసింది. చీకట్లో రోడ్డు పక్కనేవున్న డస్ట్‌బిన్ చాటుకెళ్ళి నక్కి కూర్చుంది.

ట్యూబ్‌లైటు వెలిగింది.

అప్పలాస్వామి దయానందం ఆగిపోయారు. అంతవరకు తాము వెంటాడుతున్న ఆమె ఉన్నట్టుండి హఠాత్తుగా మాయమైనందుకు చుట్టూ చూశారిద్దరూ...! ఎవరూ కనబళ్ళేదు.

చీకటి... చీకటి.

ట్యూబ్‌లైటు వెలిగింది.

ఊపిరి బిగబట్టి కూచుంది సుజాత. తను వాళ్ళకి కనబడితే వదలరని. అడుగుల శబ్దం వినిపించింది. వాళ్ళు డస్ట్‌బిన్ దగ్గిరికొస్తున్నట్టు.

''ఇక్కడున్నావా... లంజా...!'' అప్పలాస్వామి ఆమె నోరుమూసి భుజాన వేసుకున్నాడు. దయానందం ఆమె అరవకుండా జాగ్రత్తపడ్డాడు.

సుజాత... 'ఊ...' మూల్గుతోంది. గింజుకుంటుంది. అప్పలాస్వామి పశుబలాన్ని ఆమె ప్రతిఘటించలేక పోతోంది. ఆమెను నర్సింహస్వామి గుట్టమీదకు చేర్చారు.


గుట్టమీద తన కళ్ళముందు జరుగుతున్న ఘోరం చూడలేక గర్భగుళ్ళో నాటుకుపోయిన దేవుడు గట్టిగా కళ్ళు మూసుకున్నాడు.

ఒకళ్ల తరువాత ఒకళ్ళు ఆమెను... అప్పలాముడు... దయానందం...! ఊహించని అఘాతాన్నెదుర్కొన్న సుజాత స్పృహ కోల్పోయింది.

''దీన్నేం చేద్దాం?'' అప్పలాయుడు సిగరెట్ వెలిగించాడు.

''నువ్వే చెప్పు. సర్వీసు హాండువి...!''

''ఛట్... ఇట్లాంటి విషయాల్లో పరాశికం పనికిరాదు. కొంచెంసేపాగి మరోరౌండు లాగించి వదిలేద్దాం...!''



## డైరక్టర్

తెలుగు చిత్ర పరిశ్రమలో తిరుగులేదనిపించుకొని అదే స్పీడ్‌లో ఉత్తరాదికేగి అక్కడా శిఖరాగ్రానికి చేరుకున్న 'ముద్దుగుమ్మ' శ్రీదేవి త్వరలో తన సొంత హిందీ చిత్రానికి దర్శకత్వం వహించబోతోంది. కానీ... తెలుగు నుండి హిందీకెళ్ళిన సంగతి మర్చిపోవటం విచారించదగ్గ విషయం... ఈసారి అట్నుంచి నరుక్కొందామను కుంటుందేమో మరి.

"అమ్మో...! అది బొయ్యి పదిమందికి చెప్పిందంటె రేపు మన పుర్రెలు పగుల్తయి."

"సూడబోతే ఇది పరులింటి ఆడపిల్లలాగుంది. ఇటువంటోళ్ళు ఏం జరిగినా పైకి చెప్పుకోరు. సావనన్నా సత్తరుగానీ..."

"అవన్నీ నీకే తెల్సు... సర్వీసు హోండ్‌వి...!" గొణుక్కున్నాడు దయానందం.

"నీ సర్వీసులో గుర్తుంచుకోతగ్గ గొప్ప పన్లేమైన చేసినవా?" అడిగాడు అప్పలాయుడు సిగరెట్ పొగలాగి వదులుతూ.

"ఇదే నా సర్వీసులో గొప్ప పని. నువ్వేమైనా చేస్తే చెప్పు. టైం పాసవుద్ది...!" దయానందం సిగరెట్ వెలిగించాడు.

"ఐతే ఇను. అవి నేను సర్వీసులో జేరిన మొదటి రోజులు. అప్పటికింకా నా పెళ్ళి కాలేదు. మాంచి కోడెకార్లుండోణ్ణి. ఓసారి కూలి పెంచమని అమాలీలు స్ట్రైకు చేసిన్రు. సేట్లు ఒప్పుకోకుండా కొట్లు బంజేసిండ్రు. అమాలీలు కొట్ల తాళాలు బగలగొట్టిన్రు. సేట్లు మా చేతులు తడిపి రిపోర్టిచ్చిన్రు. మేం బొయ్యి ఆళ్ళ గుడిశెల మీదపడి పిన్నలు, పెద్దలు, ఆడ మగ లేకుండా అందర్నీ ఇరగబొడిసినం. నేనో గుడిశెల్దూరిన ఇంట్లోళ్ళను బైటీగ్గుంజటానికి. ఆ ఇంట్లో ఎవ్వరూ లేరు. మాంచి పిటపిటలాడే పోరుంది. తలుపేసి ఆవిక్క...!" సిగరెట్ ఆర్పేసాడు.

"ఏమైంది...?" ఆత్రుతగా అడిగాడు దయానందం.

"ఏముంది? ఇప్పుడు జేసినట్టే అప్పుడు జేసిన. కాని ఇచిత్రమేమిటంటె అది తెల్లారే సరికల్లా బాయిలో పడి సచ్చింది..."

అంతవరకు కూచుని వింటున్న దయానందం సిగరెట్ పారేసి మెరుపులా లేచి లాఠీ అందుకున్నాడు. వెంట వెంటనే అప్పలాయుడి తలమీద బలంగా పాతికసార్లు కొట్టాడు. అప్పలాయుడి తల చెక్కలై మెదడు బైటికి చిందింది. కొట్టి కొట్టి లాఠీ వొదిలేసి కూలబడ్డాడు.

అతని కళ్ళలో అగ్నిపర్వతాలు లావాను కక్కుతున్నాయి. అతని గుండెల్లో హిరోషిమా నాగసాకులు బద్దలయ్యాయి. ఒక్కసారి భోరుమన్నాడు. బలమైన ఏడుపది. గొలిని చీలుస్తూ నాభినుంచి నాసిక వరకు చీల్చుకొని వచ్చి ఆ కొండమీద ప్రతిధ్వనించి ఆక్రోశం, నీళ్ళలో చేపనేసి, మరగబెడుతుంటే, గిలగిలలాడుతూ నీరసంగా నిశ్శబ్దంగా చచ్చిపోయే విషాదభరితమైన ఏడ్పు.

ఆమెకు స్పృహ వచ్చి చిన్నగా మూల్గసాగింది.

దయానందానికి తెలిసొచ్చింది. తను జేసింది ఎంత పొరపాటో. అతని హృదయం అయ్యో... అయ్యో అని రోదిస్తోంది.

సుజాత దగ్గరకు వెళ్ళి మెల్లిగా ఆమెను లేపి చీర కట్టుకోమన్నాడు. అతనికి తనమీద తనకే అసహ్యంగా వుంది. ఆమెకు ఏదో చెప్పాలనుకున్నాడు. ఓదార్చాలనుకున్నాడు. కానీ అతణ్ని చిత్రవధ చేస్తూ గొంతునుంచి మాట రాకుండా చేస్తోంది. ఏదో బాధ. గుండె వూడి చేతిలోకి వస్తుందేమో అన్నంత దుఃఖం తన్నుకుంటూ వస్తోంది దయానందానికి. అతికష్టంమీద కళ్ళు తుడుచుకున్నాడు. నిట్టూరుస్తూ "పదమ్మా...!?" అని సిగరేట్ వెలిగించాడు.

అతనికి తన కన్నీళ్ళతో ఆమె పాదాలు కడిగి చేసిన తప్పును' క్షమించమని అడగాలనుంది. ఇంకా ఏదో ఏదో ఆమె ముందు తన పాపానికి నిష్కృతి చేసుకోవాలనుంది. కాని ఏమీ చేయలేకపోతున్నాడు.

దయానందం 'గీసిన అగ్గిపుల్ల వెల్తుర్లో అప్పలాయుడి శవం భయంకరంగా కనిపించింది.

భయంతో కేక పెట్టబోయి, నోట్లోంచి కేకరాక "ఎవరు చంపారు...?" అడిగింది సుజాత.

"నేనే...!"

"ఎందుకు...?"

"వాడు లోగడ నా అక్కని బలవంతంగా చెరిసిండు. అభం శుభం ఎరుగని నా అక్క బాయిలోపడి సచ్చిపోయింది. ప్రతీకారంగా నా వంతు పని నే చేసిన."

ఆమె మౌనంగా వింది.

ఇద్దరూ కదిలారు.

కోనేటి పక్కగా నడుస్తున్నారు.

గుట్టమీంచి కోనేరు రెండు తాటిచెట్ల లోతునుంది. కోనేరు అడుగు వరకు గుట్ట నిటవాలుగా ఉంటుంది. అడుగున పెద్దరాళ్ళతో.

దయానందానికి రెండడుగులు వెనక నడుస్తున్న సుజాత ఒక్క అంగలో దయానందాన్ని సమీపించి కసిగా అతన్ని కోనేట్లోకి తోసింది.

"అక్కా...!" చచ్చిపోయిన అక్కను తల్చుకుంటూ దయానందం పెట్టిన చావుకేక నర్సింహస్వామి గుట్టమీద మార్మోగింది.

"నా వంతు పని నేనూ చేసా...'" గొణుక్కుంటూ వడివడిగా చీకట్లో కల్సిపోయింది సుజాత... ఆమె.

*

(ఈ కథ కేవలం కల్పితం. ఎవర్నీ ఉద్దేశించి వ్రాసింది కాదు... రచయిత)

